www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 10 జనవరి 2025

క్రీడాకారునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మదనపల్లెకు చెందిన యూసఫ్ ఎంపికయ్యాడు. జనవరి 17 నుండి 19 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని పూరిలో జరిగే జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ప్రాతినిత్యం వహిస్తాడు. క్రీడల పట్ల మక్కువ కలిగిన విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు యూసఫ్‌ను ఆర్థికంగా ఆదుకుంటూ గురువారం విజయభారతి పాఠశాలలో క్రీడాకారుడు యూసఫ్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. జాతీయ స్థాయి పోటీలలో రాణించి భారత జట్టుకు ఆడాలని యూసఫ్‌కు శుభాశీస్సులు అందజేశారు.

యూసఫ్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న సేతు

గజ..గజ

జిల్లాలో పెరిగిన చలి తీవ్రత

పడిపోయిన ఉష్ణోగ్రతలు

వాతావరణంలో మార్పులు

కమ్ముతున్న పొగ మంచు

చలిమంటలతో ఉపశమనం

చలికి మంట కాచుకుంటున్న పిల్లలు, వృద్ధులు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో రోజు రోజుకు చలి తీవ్రత అధికంగా పెరిగిపోతుంది. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా చలి, మంచు తీవ్రత బాగా పెరిగింది. ఉదయం ఎనిమిది గంటలు దాటినా కూడా ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. ఉదయం పొగమంచుతో పూర్తిగా కమ్ముతోంది. చల్లని గాలులు వీస్తుండడంతో ప్రజల వణికి పోతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి 23 డిగ్రీల ఉష్ణోగ్రత, ఉదయం 6 గంటలకు 15 డిగ్రీ ఉష్ణోగ్రత నమోదవుతోంది. రోజురోజుకు ఉష్ణోగ్రత తగ్గిపోతున్నది. రాబోయే రోజుల్లో కూడా ఇదే కొనసాగే అవకాశం కనిపిస్తోంది. ప్రజలు బయటకు రావాలంటే ఉనికి పోతున్నాను. చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం జలుబు, దగ్గు, జ్వరంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.

పొగ మంచుతో ఇబ్బందులు

చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో పాటు పొగమంచు ఎక్కువగా ఉండడంతో తెల్లవారు జాము నుంచి వాహనదారులు రోడ్‌పైకి రావాలంటే భయపడుతున్నారు. చిరు వ్యాపారులు సొంత గ్రామాల నుండి వివిధ వ్యాపారాల, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగస్తులు మండల, మున్సిపల్ కేంద్రాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. సైకిళ్లు, మోటారు వాహనాలపై రావాల్సి వస్తుండడంతో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని పలువురు చెబుతున్నారు. మంచుకు ద్విచక్ర వాహనదారులు, పెద్ద వాహనాలు నడపటం డ్రైవర్లకు ఇబ్బందిగా ఉంది. ఈ నేపథ్యంలో పొగమంచు వల్ల తరచూ ప్రమాదాలు కూడా అవుతున్నాయి. ఇటీవల కాలంలో సుండుపల్లె నుంచి రాయచోటికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా పొగ మంచుతో రోడ్డుపైన అదుపు తప్పి కింద పడి ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. పొగ మంచు ఎక్కువగా ఉండటం గుంతలు ఎక్కడున్నాయో కూడా కనిపించక వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారు.

ఉన్ని దుస్తులకు గిరాకీ

చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉండే దుస్తులకు భారీగా గిరాకీ పెరిగింది. మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రంలో ఎక్కువగా ఉన్ని దుస్తులు అమ్మకాదారులు పెద్ద సంఖ్యలో వ్యాపారాలు సాగిస్తున్నారు. చలిని దృష్టిలో ఉంచుకొని స్వెటర్లు, తలకు టోపీలు పలువురు వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

రోగులు జాగ్రత్త

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు చలికి జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని వైద్యులు చెబుతున్నారు. చలి వల్ల ఊపిరితిత్తులు కొంత ఆయాసానికి గురవుతాయి, చర్మం పగుళ్లు బారడం జరుగుతుందని జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. చిన్న పిల్లలు చలిగాలి సోకకుండా స్వెటర్లు, మెత్తని రగ్గులు వాడాలని నిపుణులు చెబుతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

చిన్న పిల్లలు, వృద్ధులు శీతాకాలంలో అప్రమత్తంగా ఉండాలి. ఉన్ని దుస్తులు ధరించి, వేడి నీళ్ళను తీసుకోవాలి. ప్రతి ఒక్కరు మాస్క్ ధరించి చల్లని వస్తువులు తీసుకోకుండా పెద్దాపురం జాగ్రత్తలు పాటించాలి.

- ఎన్.కొండయ్య డిఎంహెచ్ఒ, రాయచోటి.

ఉదయం 8.30 గంటలకు జాతీయ రహదారిపై మంచు

సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి

- సమీక్ష సమావేశంలో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి- రాయచోటి

అన్నమయ్య జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేయాలని రాజంపేట పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్మన్ పి.వి.మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లో పిజిఆర్‌ఎస్ హాలులో కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో ఎంపీ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట, తంబళ్లపల్లె శాసనసభ్యులు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప జడ్‌పి చైర్మన్లు శ్రీనివాసులు, శారద హాజరయ్యారు. సమావేశ ప్రారంభంలో కలెక్టర్ ఎంపీకి, సభ్యులకు సాదరంగా ఆహ్వానం పలికారు. ముందుగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో మొదటిసారిగా సమావేశం నిర్వహించడం సంతోషకరమని చెప్పారు. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలి అనేది ముఖ్య ఉద్దేశమన్నారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీరాజ్ సంస్థలు, మున్సిపల్ బాడీ స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరి మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం డ్వామా, పంచాయతీరాజ్, గృహ నిర్మాణం, జడ్‌పికి సంబంధించి జాతీయ రూబన్ పొజిషన్, గనులు భూగర్భం, గ్రామీణ నీటిపారుదల, వైద్యం, ఆరోగ్యం తదితర శాఖల వారీగా చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో చర్చించిన ప్రతి అంశంపై అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఉపయోగపడే పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అదనంగా నిధులు అవసరమైతే కేంద్రం నుంచి తెచ్చుకోవడానికి వీలుంటుందని, అందుకు తాము కూడా కృషి చేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోనే అత్యధిక ఎన్‌హెచ్ రోడ్లు, రోడ్లు రాజంపేట పార్లమెంటు అన్నమయ్య జిల్లా పరిధిలో ఉన్నాయని, జల్‌జీవన్ మిషన్‌లో 15 శాతం ఎస్సీలకు ఖర్చు చేయాల్సి ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకొని రాజంపేట పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ సభ్యులు సమావేశంలో లేవనెత్తిన అంశాలన్నిటిని నోట్ చేసుకున్నామని తెలిపారు. తంబళ్లపల్లిలో పోస్టుమార్టం, పీలేరులో 52 పడకల ఆసుపత్రిలో వైద్యులు అందుబాటు, ట్రామాకేర్ సౌకర్యం, శానిటేషన్ వర్కర్లు, 15 ఆర్థిక సంఘం నిధులకు పంచాయతీ కార్యదర్శుల సహకారం, జడ్‌పి నుంచి అనుమతులు ఇచ్చిన పనులను అమలు చేయడం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ఉపయోగపడే పనులను ఎంపీ నిధుల కింద ప్రతిపాదించినప్పుడు అవసరమైన అనుమతులను సత్వరం పొందేలా అధికారులు కృషి చేయాలన్నారు. తంబళ్లపల్లి శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ గృహ నిర్మాణానికి సంబంధించి 90 మ్యాన్డెస్ నిధులు మధ్యలో దళారులు తీసుకోకుండా లబ్ధిదారుకు బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ మండలాలు, గ్రామాల్లో పంచాయతీ మున్సిపల్ మండల తీర్మానం మేరకు పనులు చేపట్టాలని కోరారు. ప్రభుత్వాసుపత్రిలో రాత్రి వేళల్లో వైద్యులు, నర్సులు విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిత్తూరు జడ్‌పి చైర్మన్ మాట్లాడుతూ గ్రామ సభల్లో ప్రతిపాదించిన సిసి రోడ్లు, కాలువ నిర్మాణాలకు సంబంధించి ఎక్కడెక్కడ పనులు చేపట్టిన వివరాలను ప్రజాప్రతినిధులకు అందించాలని కోరారు. అంతకుముందు సమావేశం ప్రారంభంలో జిల్లాలో అమలవుతున్న పథకాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో జడ్‌పి సిఇఒ ఓబులమ్మ వివరించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, మండల అధ్యక్షులు, జడ్‌పిటిసిలు పాల్గొన్నారు.

చిన్నపాటి జాగ్రత్తలతో హెచ్‌ఎంపివిని దూరం చేద్దాం

- డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్ఒ కొండయ్య

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

తేలికంగా చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే హెచ్‌ఎంపివి వైరస్ వ్యాప్తిని నియంత్రించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య అన్నారు. గురువారం డిఎంహెచ్ఒ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండి వైద్యులు సూచించిన నియమ నిబంధనలు పాటించాలని కోరారు. హ్యూమన్ మెటా న్యూమో వైరస్ 5 నుంచి 65 సంవత్సరాల ఆరోగ్యవంతులపై ఎలాంటి ప్రభావం చూపదన్నారు. ఐదేళ్లలోపు చిన్న పిల్లలకు, వ్యాధి నిరోధక శక్తి లేనివారికి, దీర్ఘకాలిక రోగులకు, వయోవృద్ధులలో ఉన్నవారికి మాత్రమే వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ వ్యాధి కొత్త వైరస్ కాదని సాధారణ వైరస్ మాత్రమే అని దీన్ని వైద్యులు 24 సంవత్సరాల కిందటే గుర్తించారని ప్రజలు భయాందోళనలు చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారు. వైరస్ ద్వారా సంక్రమించే వ్యాధులకు యాంటీబయాటిక్ మందులు పనిచేస్తాయని, చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధి నుండి పూర్తిగా రక్షణ పొందవచ్చని తెలిపారు. కాబట్టి ప్రజలు తరచూ చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని మాస్కులు ధరించాలని, మంచినీరు ఎక్కువ తీసుకోవాలని తాజా పౌష్టికాహారం తీసుకోవడం బహిరంగ ప్రదేశాలలో మార్కెట్లలో తిరగకూడదని చెప్పారు. దగ్గు జలుబు ఉన్న వారికి దూరంగా ఉండాలని, కళ్ళు తరచూ చేతులతో తాకకుండా ఇతరులతో కరచాలనం చేయకూడదని పేర్కొన్నారు. దగ్గు జ్వరంతో బాధపడే పిల్లలను బడికి పంపకూడదన్నారు. పిల్లలకు సకాలంలో ప్రభుత్వం అందించే టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్వేలను అధికారి డాక్టర్ రియాజ్ బేగ్, వైద్యులు పాల్గొన్నారు.

చమర్తిని సన్మానిస్తున్న మేకావారిపల్లి గ్రామస్తులు

గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దాం : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసానిస్తూ గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు దిశా నిర్దేశం చేశారు. గురువారం పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు ఆధ్వర్యంలో మేకవారిపల్లె గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి చమర్తిని గజమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచామని, కలిసికట్టుగా పార్టీ ప్రతిష్టతకు కృషి చేద్దామని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి సింగన పరుశురాం నాయుడు, గ్రామ నాయకులు గంజి ఆంజనేయులు, మేకా వెంకటసుబ్బయ్య, మేకా సుబ్బయ్య, కవటాల శ్రీహరి, సుబ్రహ్మణ్యం, హరి, వెంకటేష్, చిన్న, చంద్రబాబు, ఆదినారాయణ, అభిషేక్, నరేంద్ర, రెడ్డయ్య రవిశంకర్, రామచంద్ర, మేక కృష్ణయ్య పాల్గొన్నారు.

తిరుపతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తిరుపతి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, మృతుల కుటుంబాలకు రూ.కోటి నష్టపరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, టిటిడి ఇఒను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వాల్మీకి సంఘం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం, వైకుంఠ ద్వార దర్శన ఉచిత టోకెన్లు ఇచ్చే విష్ణు నివాసంలో భక్తులు క్యూలైన్‌లో తోపులాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. దీనికి కారకులైన వారిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి, దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహిస్తూ టిటిడి ఇఒను సస్పెండ్ చేసి, భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. టిటిడి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి వల్లే ఇంత పెద్ద ఎత్తున ప్రమాదం సంభవించి ఆరు కుటుంబాల్లో తీరని విషాదం నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు జయసింహ, భగీరదేవా, జగదీష్, నరసింహులు, లక్ష్మీనారాయణ, కోనే రమణప్ప, వెంకటరమణ, జయరాం, కృష్ణ, నిర్మలమ్మ, మునిస్వామి, కృష్ణప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

చెరువులకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల విన్నపం

ప్రజా సమస్యలను సమావేశంలో వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-పీలేరు

మండలంలోని చెరువులకు నీరు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పీలేరు మండల ప్రజా ప్రతినిధులు అధికారులను కోరారు. గురువారం పీలేరు మండల వైస్ ఎంపిపి హరితా వెంకట రమణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి కంభం నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలోని వేపులబైలు పంచాయతీ పరిధిలోని బలపాలవంకకు అనుసంధానంగా ఉన్న కాలువలు అన్యాక్రాంతం అయ్యాయని, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకుని కాలువల సమస్యను పరిష్కరిస్తే బలపాలవంక ద్వారా పంచాయతీ పరిధిలోని మూడు చెరువులకు నీరు చేరి, ఆయా చెరువుల దిగువన ఉన్న భూమి సాగులోకి వస్తుందని చెప్పారు. ఈ ఆక్రమణలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో చెరువులకు నీరు అందక కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తం చేశారు. మరో ఎంపిటిసి లలిత మాట్లాడుతూ పట్టణంలో కొత్తగా ఇళ్ళు నిర్మించుకునే వారు తమ ఇండ్లకు విద్యుత్ సర్వీస్ కోసం ట్రాన్స్‌కోకు ఆన్‌లైన్ ద్వారా డబ్బులు కట్టినప్పటికీ లైన్‌మెన్ మధు విద్యుత్ సర్వీస్ ఇవ్వడానికి రూ.2000 చొప్పున అడుగుతున్నాడని ఆరోపించారు. ఇదేంటని ప్రశ్నించే ప్రజా ప్రతినిధుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. అతనిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకో సభ్యురాలు శిరీష మాట్లాడుతూ పట్టణంలోని పద్మావతి నగర్, నాగిరెడ్డి కాలనీ ప్రాంతాల్లో లో ఓల్టేజీ సమస్య ఉందని తెలిపారు. కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. ట్రాన్స్‌కో ఎఇ మహమ్మద్ ఇలాహి స్పందిస్తూ పట్టణంలో ఇండ్ల నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి తగిన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాలు చూపితే లోపలికి సమస్యను నివారించవచ్చని పేర్కొన్నారు. వైస్ ఎంపిపి హరిత వెంకట రమణ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ లతీఫ్ ఖాన్ మాట్లాడుతూ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో చెత్తాచెదారం నిండుకుని దుర్వాసన వెదురుజల్లుతోందని తెలిపారు. పంచాయతీ, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో ఈ సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. ఎంపిటిసి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ సచివాలయాల్లో సిబ్బంది ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఇవ్వడంలేదని ఆరోపించారు. సమావేశంలో మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కేన్సర్ రోగులకు కేశదానం

కేశాలు దానం చేసిన చిన్నారికి పూలమొక్క ఇస్తున్న సిద్ధిక్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కేన్సర్ బాధితుల మోహాల్లో చిరునవ్వు చిందించడానికి హెల్పింగ్ మైండ్స్ గొప్ప సంకల్పంతో తలపెట్టిన హెయిర్ డోనేషన్ కార్యక్రమానికి మహిళలు, అమ్మాయిలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేశాలు దానం చేస్తున్నారు. గురువారం మదనపల్లికి చెందిన రామాంజులు, సునీత దంపతుల కుమార్తె ధనశ్రీ హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి తమ కేశాలను దానం చేశారు. ధనశ్రీకి ప్రశంస పత్రంతోపాటు పూలమొక్కలు బహుకరించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ మాట్లాడుతూ వయసులో చిన్న వారైనా సేవా గుణంలో గొప్ప మనసును చాటుకుంటూ చిన్నారులు, యువతులు కేశాలు దానం చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇప్పటికే 66 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేశాలు దానం చేసారని, రాష్ట్ర వ్యాప్తంగా కేన్సర్ బాధితులకు ఎవరికైనా విగ్గులు కావాలంటే తమ సంస్థ ఉచితంగా పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ధనశ్రీ తల్లిదండ్రులు చిన్నప్రాయం నుండే పిల్లలకు సేవా భావం కలిగించాలని, తమ కుమార్తె దాతృత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, హర్ష, ఖాజా పాల్గొన్నారు.

విద్యార్థికి దుస్తులు పంపిణీ చేస్తున్న లక్ష్మీప్రసాద్‌రెడ్డి

సొసైటీ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి -రాయచోటి

13 సంవత్సరాలుగా ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా అయ్యప్ప సేవా సొసైటీ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం అందరికీ ఆదర్శనీయం అని మంత్రి సోదరుడు, నియోజకవర్గ టిడిపి నేత డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని సుద్దలవాండ్లపల్లె రోడ్డులో ఉన్న మణికంఠగిరిపై అయ్యప్ప సొసైటీ వారి ఆధ్వర్యంలో పేద పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలు కూడా సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని రాయచోటి నియోజకవర్గ పరిధిలోని గాలివీడు మండలంలోని టంటంవారిపల్లి, సంబేపల్లి మండలంలోని గురిగింజకుంట హరిజనవాడ, వీరబల్లి మండలంలోని మట్లి కొత్తపల్లి, మట్లి రెడ్డివారిపల్లి,సంఘం వాండ్లపల్లె, రాయచోటి మండలంలోని గుంటిమడుగు, వరిగ పాపిరెడ్డిగారిపల్లె, బొట్ల చెరువు, ఎగువ అబ్బవరం హరిజనవాడ పాఠశాలల్లో చదువుతున్న 250 మంది పేద విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకొని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడమే కాకుండా పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాసరాజు,టిడిపి నేత సురేష్ రెడ్డి,అయ్యప్ప సేవా సొసైటీ అధ్యక్షులు బసిరెడ్డి స్వామి,సభ్యులు మల్లన్న, మురళీమోహన్ రాజు,సురేష్ నాయుడు, రమేష్,ఆంజనేయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడంపై హర్షం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

బ్రిటీష్ వారితో విరోచితంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు, వడ్డెర నాయకుడు ఒడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం జనవరి 11న అధికారికంగా నిర్వహించడం శుభపరినామమని పీలేరు నియోజకవర్గ వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామస్వామి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని స్వాగతిస్తు ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహిస్తామన్నారు. గురువారం విజయవాడలోని బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ నుంచి జిఒ పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాన్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకుడు మురళికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. **రాయచోటి:** వడ్డేఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రతి ఏటా నిర్వహించాలని జిఒ విడుదల చేయడంపై ఎపి వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం హర్షం వ్య క్తం చేశారు. ప్రభుత్వం వడ్డెర్ల పౌరుషానికి పోరాటానికి సాహసానికి చిహ్నామైన వడ్డే ఓబన్న జయంతిని జరుపుకోవాలని గెజిట్‌లో పొందుపరచడం ద్వారా వడ్డెర్లను గుర్తించి గౌరవించిట్లుగా ఆనందం వ్యక్తంచేశారు.

సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న రూపానందరెడ్డి

ప్రతి గ్రామానికి సిసి రోడ్లు : 'ముక్కా'

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల పరిధిలోని వైకోట గ్రామం నుంచి అడవి మార్గంలో గుండాల నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు దాదాపు 2.50 కిలో మీటర్ల సిమెంటు రోడ్డు రహదారి నిర్మాణాని కుడా చైర్మన్ ముక్కా రూపనందరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సిసి రోడ్లు వేయిస్తామని చెప్పారు. అభివృద్ధి అంటే మాటల్లో చెప్పడం కాదని చేతల్లో చేసి చూపించ డమని అన్నారు. సంపూర్ణ గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎన్నో సంవత్స రాలుగా వైకోట నుంచి గుండాలకోన వరకు అడవి మార్గంలో రోడ్లు లేక సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ప్రజలంతా కలిసి రూపానందరెడ్డి దృష్టికి తీసుక పోయిన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు కోట్లతో సిసి రోడ్డు వేయించడం సంతో షంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.10 లక్షల వ్యయంతో..

మండల పరిధిలోని రెడ్డిపల్లి పంచాయతీ దళితవాడలో కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో రొంపిచర్ల మురళి గురువారం రూ.10 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డును వేయించారు. ఈ సంద ర్భంగా మురళీ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సిమెంట్ రోడ్డు కోసం ఎదురుచూస్తున్న దళితవాడ గ్రామ ప్రజల ఆకాంక్షను నెరవేర్చామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిసి రోడ్లకు భూమిపూజ చేస్తున్న చమర్తి జగన్మోహన్ రాజు

గ్రామాల అభివృద్ధికి పల్లెపండుగ :' చమర్తి'

వీరబల్లి : గ్రామాల అభివృద్ధి పల్లెపండుగ లక్ష్యమని టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని సానిపాయి పంచాయతీ పెద్ద దళితవాడ, జింక దళితవాడ, జోగి మాలపల్లె, వెల్లులూరివారిపల్లెలో రూ.15.80లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలు రోళ్ల మడుగు నుంచి వచ్చే తాగు నీటిని కూరగాయలు, పూల చెట్లకు, తోటలకు వాడుకుంటున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటిని ఎలా వాడుకోవడం వలన గ్రామాల ప్రజలు లకు తాగునీరు రావడం లేదన్నారు. పల్లె సీమల అభివృద్ధి కోసమే సిఎం చంద్ర బాబు పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు, ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చి దిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేసి ప్రజలను అధోగతిపాలు చేసిం దని ఆరోపించారు. కార్యక్రమంలో మండల ఇఒపిఆర్‌డి గ్రామ స్పెషల్ ఆఫీసర్ రామచంద్రారెడ్డి, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ నాగూర్ బాషా, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది ,మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్‌రాజు, మండల ఉపాధ్యక్షులు దుర్గం ఆంజనేయులు, మాజీ సర్పంచ్ నేతి వెంకటరమణ, బిసి నాయకులు జయరాంయాదవ్, కాంట్రాక్టర్ లక్ష్మణరాజు, నాగేశ్వర్ నాయుడు పాల్గొన్నారు.

నేడు కలకడ మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కలకడ : కలకడ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ అబ్దుల్ రహీం తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి శ్రీదేవి రవికు మార్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తమ నివేదికలతో హాజరుకావాలని తెలిపారు.

రైళ్ల నిలుపుదలను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-పుల్లంపేట : రాజంపేట నుంచి రైల్వేకోడూరు వరకు పాత విధానంలో రైళ్ల నిలు పుదలను పునరుద్ధరించాలని గుంతకల్లు డివిజన్ రైల్వే బోర్డు సభ్యులు తళ్లెం భరత్ కుమార్‌రెడ్డి, డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తాను కోరారు. గురువారం రాజం పేట రైల్వేస్టేషన్‌కు తనిఖీల నిమిత్తం విచ్చేసిన డిఆర్‌ఎంను భరత్ కుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి నందలూరు నుంచి రైల్వేకోడూరు వరకు గల రైల్వే నిలు పుదల ను, సమస్యలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కోవిడ్‌కు ముందు నందలూరు, రాజంపేట, ఓబు లవారిపల్లి, రైల్వేకోడూరు, రెడ్డిపల్లిలో రైళ్ల నిలుపుదలను పునరు ద్ధరించాలని కో రారు. రెడ్డిపల్లి రైల్వే స్టేషన్ నిలుపుదల చేస్తున్న ఇంటర్‌సిటి, అరకోణం రైళ్లను కూడా పునరుద్ధరించాలని కోరినట్లు తెలిపారు. డిఆర్‌ఎం సానుకూలంగా స్పం దించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పల్లపు జనార్ధన పాల్గొ న్నారు.

మల్లయ్యకొండ వేలం పాట వాయిదా

ప్రజాశక్తి-తంబళ్లపల్లి : మహాశివరాత్రి పండుగకు మల్లెకొండపై జరిగే ఉత్సవాల సందర్భంగా తలనీలాల సేకరణ, టోల్గేట్, పూజా సామగ్రి అమ్మకాలు తది తరాలపై జరగాల్సిన వేలంపాట గురువారం వాయిదా పడింది. ఆ మల్లయ్య కొండపై ఆలయ ఇన్స్‌పెక్టర్ శశికుమార్, ఇఒ మునిరాజాల ఆధ్వ ర్యంలో వేలంపాట నిర్వహించేందుకు ప్రయత్నించారు. ఇంతలో కూటమి నాయకులు గత సంవత్సరంలో ఆలయానికి వేలంపాట ద్వారా వచ్చిన ఆదా యాన్ని ఖర్చు, తది తర వివరాలను బహిర్గతం చేయాలన్నారు. జమ కర్చుల లెక్కలు తేల్చినా అన తరమే వేలంపాట నిర్వహించాలని పట్టుబట్టారు. అంత వరకు వేలంపాట జరపరాదని అడ్డుకున్నారు. చేసేది లేక ఇన్స్‌పెక్టర్ వేలం పాటను వాయిదా వేశారు. కార్యక్రమంలో ఎస్ఐ లోకేష్ రెడ్డి, పాటదారులు పాల్గొన్నారు.

బండెన్నస్వామి ఆలయానికి మట్టిరోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-బి.కొత్తకోట : రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్ర సాద్‌రెడ్డి ఆదేశాలతో మండలంలతోని బీరంగి పంచాయతీ, గూగూటికోనలోని వెలసిన బండెన్నస్వామి ఆలయానికి రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగు తోంది. ఈ సందర్భంగా ఆలయ పీఠాధిపతిపగడాల లక్ష్మీపతి స్వామి మాట్లాడుతూ ఆలయానికి సిమెంట్ రోడ్డు మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా బీరంగి సచివాలయం అధికారులు తాత్కాలిక మట్టిరోడ్డుని ఆలయానికి ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఆలయా నికి సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తామని ఉన్నతాధికారులు తెలిపారు. తాత్కాలిక మట్టి రోడ్డుకు సహకరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డికి, టిడిపి తంబళ్లపల్లి ఇంఛార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మట్టి రోడ్డును పరిశీలిస్తున్న లక్ష్మీపతిస్వామి

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

మదనపల్లి: సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అద్దంకి జానకినాథ్, ప్రధానోపాధ్యాయురాలు నిడిగింటి లక్ష్మి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతి సంవత్సరం పుష్య మాసంలో సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే టప్పుడు ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపు కుంటారని అన్నారు. ఆడపడుచులు ఇంటి ముంగిటలతో రంగవల్లులు వేసి అందంగాతీర్చి దిద్దారు. గంగిరెద్దులాట, హరిదాసులతో ఆనందంగా పండుగను జరుపుకుంటారని అన్నారు.ఈసందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తు లతో హాజరై భోగిమంటలు, ఉట్టి కొట్టడం ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యా యులు వెంకట రమణ, సురేష్, ఉపాధ్యాయులు లక్ష్మి, సుహాసిని, నాగర త్నమ్మ, రామ్ తులసి, ఆదిలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ లోని జడ్‌పి హైస్కూల్‌లో కూడా సంక్రాంతి సంబరాలు ఘనం గా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సాంప్ర దాయ దుస్తులు ధరించి వేడుకలకు హాజరైనారు. హరి దాసు కారణలో ఆమంచి సుబ్రహ్మణ్యం, బుడబుక్కల వేషధారణలో గోర్ల నాని, సోదెమ్మ వేషధా రణలో జంగిడి కళ్యాణిల వేసధారణలు ఎంతగానో ఆకట్టు కున్నవి. ఖాదం బాషా, డాక్టర్ మీసరగడం నాగేంద్రప్రసాద్, శిల్పి ఆనం దచారి, జీవి ప్రసాద్, గంగనపల్లి వెంకటరమణ, లక్ష్మీనా రాయణ, స్వర్ణలత, గీత, రమణమ్మ,జ్యోతి ప్రియా, గౌరీ, సుబ్బరాయుడు,రమణమ్మ, ప్రమీల, రాహుల్ పాల్గొన్నారు.

ఫ్యూచర్ మైండ్స్‌లో..

రాజంపేట అర్బన్ : స్థానిక శివాజీనగర్‌లోని ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో గురువారం కరస్పాండెంట్ నంద కిషోర్ ఆధ్వర్యంలో పద్ధతిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు వేసిన రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగి మంటల వేడుకల మధ్య చిన్నారులకు భోగి స్నానాలు చేయించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నంద కిషోర్ మాట్లాడుతూ నాగరిక పోకడలతో సెల్ ఫోన్ లకు విద్యార్థులు అలవా టు పడు తున్న నేపథ్యంలో సంస్కృతి, సంప్రదాయాలు పండుగ విశిష్టతలు చిన్నారులకు తెలియ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో..

రామాపురం : మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల లోసంక్రాంతి సంబరాలను తెలుగు ఉపాధ్యాయుడు రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్యామలాదేవి మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయ పండుగల విశిష్టత గురించి విద్యా ర్థులకు వివరించారు. పాఠశాల ఆవరణమంతా ఉపాధ్యాయులు బాలికలతో కలిసి రంగవల్లిలతో నింపేశారు. పిల్లలు వేసిన కోలాటం ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు.

శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో..

రాయచోటి : పట్టణంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశా లలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బయ్యా రెడ్డి, విశిష్ట అతి థిగా ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షులు పబ్బిశెట్టి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బయ్యా రెడ్డి మాట్లాడుతూ కళాశాల యాజమాన్యానికి అధ్యాపకులకు విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ భారతీయ సనాతన సంప్రదాయాలను గౌరవిస్తూ భావి తరాలకు భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే పండుగ పర్వదినాలను కులమతాలకు అతీతంగా జరుపుకొని భిన్న త్వంలో ఏకత్వాన్ని చాటాలని సూచించారు. సంక్రాంతి సంబరాల నిర్వహణలో భాగంగా రంగవల్లి పోటీలు, కోలా టం, ఉట్టి కొట్టడం, భోగి మంటలు వంటి సాంప్రదాయక ఆటల పోటీలు, కార్యక్రమాలను నిర్వహించి కళాశాల ఆవ రణలో తెలుగుదనాన్ని ప్రతిబింబించి నేటి యువతరానికి ప్రాచీన సంప్రదాయాలను పరిచయం చేశారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహి ంచిన వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు జ్ఞాపిక లను, బహు మతులను బహూకరించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ ఇన్‌ఛార్జి సురేందర్‌రెడ్డి, విఆర్‌డిఎ ప్రతినిధి అల్లాబకాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయభారతి పాఠశాలలో..

మదనపల్లె అర్బన్ : స్థానిక సొసైటీ కాలనీలోని విజయభారతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోటాపోటీగా పాఠ శాలలో రంగు రంగుల ముగ్గులు వేసి వివిధ ఆకారాలలో రంగ వల్లులను తీర్చిదిద్ది అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. చదు వుతో పాటు విద్యార్థులకు సాంప్రదాయాలపై అవగా హన కల్పించేందుకు ఇటువంటి కార్య క్రమాలు ఏర్పాటు చేయడం పట్ల కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ను అభిన ందించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉట్టిని కొడు తూ అం దరిని ఉత్తేజపరిచారు. కార్యక్ర మంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **గాలివీడు :** స్థానిక బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చుట్టూ మామిడి తోరణాలతో అలంకరించి, భోగిమంటలు, రంగవల్లులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు మొహిద్దిన్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు దుర్గేశ్వరరాజు ఉపాధ్యాయులు సుబ్బరా యుడు, కానాల శివారెడ్డి, నరేంద్ర, రవికుమార్, భయ్యా ఒడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పుల్లంపేట:** మండల పరిధిలోని జడ్‌పి హైస్కూల్ అనంతంపల్లి, శ్రీ ప్రత్యూష హై స్కూల్, శ్రీ శాంతినికేతన్ హైస్కూల్, దలవాయిపల్లి ప్రాథమిక పాఠశాల అన్ని ప్రభు త్వ, ప్రయివేట్ పాఠశాలల్లో గురువారం ప్రధానోపాధ్యాయుల సమక్షంలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి భోగి మంటలు వేస్తూ కోలాటం చేస్తూ విద్యార్థులను ఆనందపరిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అవ్వారు శ్రీనివాసులు, జయలక్ష్మి, ఎస్‌వి.రమణ, టివి.రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో..

రామసముద్రం : మండలంలోని మోడల్ పాఠశాలలో ప్రిన్సిపల్ మునిస్వామి నాయక్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాఠశాల కమిటీ ఛైర్మన్ బాలాజీ పాల్గొన్నారు. కార్యక్ర మంలో సంప్రదాయ దుస్తులతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముత్యాల ముగ్గులు, భోగి మంటలు, గొబ్బిళ్లు, గాలి పథకాలు ఎగుం వేసి ముంద స్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

ఇందిరమ్మ కాలనీలో..

పీలేరు : పీలేరు-చిత్తూరు మార్గంలోని ఇందిరమ్మ కాలనీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు వైభవంగా నిర్వహించారు. పిల్లలచేత గొబ్బెమ్మ పాటలు పాడించి, భోగి మంటలు, సంక్రాంతి ముగ్గులు వేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్ర దాయాలను భావితరాలకు అందించడానికి ఇది ప్రధాన మైనదని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఓబుల్‌రెడ్డి, శెట్టి సుబ్రహ్మణ్యం, సెల్వి, పుష్పలత, షకీలా బాను, సరస్వతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

నలంద హై స్కూల్‌లో..

లక్కిరెడ్డిపల్లి: ముందస్తు సంక్రాంతి వేడుకలను విద్యా ర్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం,కలసి జరుపు కున్నారు. కరస్పాండెంట్ బాలసుబ్రమణ్యం మాట్లా డుతూ సంస్కృతి, సాంప్రదాయాలపై పిల్లలకు అవగాహన కల్పిం చినట్లు తెలిపారు. ముగ్గుల పోటీలు, పతంగులు ఎగర వేయడం, ఉట్టి కొట్టడం, వంటి పోటీలు నిర్వహించి గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

విద్యాజ్యోతిలో..

వాల్మీకిపురం: మండలంలోని చింతపర్తి శ్రీ విద్యాజ్యోతి చిల్డ్రన్స్ అకాడమీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ముంద స్తు సంక్రాంతి సంబరాలు గురువారం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు, వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు, గ్రామీణ క్రీడలతో సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. సంక్రాంతి విశిష్టతను తెలిపే విధంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. విద్యార్థుల చేత గాలిపటాలను ఎగుర వేశారు. ఈ వేడుకల్లో స్కూల్ కరస్పాండెంట్ ఎఎస్ఎన్ కుమార్, హెచ్‌ఎం హసీన పాల్గొని, విద్యార్థులతో కలసి భోగి మంటను వేసి దాని చుట్టూ తిరుగుతూ కోలాటాలు ఆడుతూ ఉల్లాసంగా గడి పారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.

మాధురి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో..

సుండుపల్లి: మండల కేంద్రం సుండుపల్లిలోని మాధురి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కస్పాండెంట్ ఆర్ సుధాకర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యా ర్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ స్థానంలో ప్రతిభ అనే విద్యార్థి, రెండో బహుమతి కౌసల్య లాస్య , మూడో బహుమతి ప్రియాంక గెలుచుకున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ చంద్రనాయక్, ఓబులేష్, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

సుండుపల్లి : విద్యార్థికి బహుమతి అందిస్తున్న కరస్పాండెంట్

రాయచోటి : భోగిమంటను వెలిగిస్తున్న డాక్టర్ బయ్యా రెడ్డి

రామాపురం: ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

భూ రీసర్వేకు రైతులు సహకరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రామాపురం

భూమి రీసర్వే ప్రజల్లో అపోహలు భయాందోళన వద్దని రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాసులు పేర్కొ న్నారు. మండలంలో గతంలో జరిగిన రీ సర్వేలో మిగిలిన మూడు రెవిన్యూ గ్రామాలలో తిరిగి రీ సర్వే జరుగుతుందని ఎలాంటి అపోహలకు భయాందోళన చెందవలసిన పనిలేదని అన్నారు. గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.20న నల్లగుట్టపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రీ సర్వే సమయంలో తమ భూములు వద్ద ఉండి పక్కగా చేయించుకో వాలన్నారు. ఈ ర్యాలీలో తహశీల్దార్ రామాంజనేయులు, రీ సర్వే డిటి, ఆర్ఐ, విఆర్‌ఒలు పాల్గొన్నారు.**నిమ్మనపల్లె :** భూ రీసర్వే చేసే సమయంలో సంబంధించిన రైతులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీ ల్దార్ ధనుంజయులు, సర్వే పర్యవేక్షణాధికారి పల్లా ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రాచవేటివారిపల్లె పంచాయతీలోని దిగువమాచిరెడ్డిగారిపల్లెలో భూ రీ సర్వే ప్రక్రియపై జిల్లా కేంద్రం నుంచి వచ్చిన సర్వే పర్యవేక్షణాధికారి స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టి, గ్రామసభను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ రీ సర్వే ప్రాజెక్టు ను గతంలో కంటే ప్రస్తుతం మరింత పటిష్టంగా, తప్పులు లేకుండా చేపట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈనెల 20 నుంచి మాచిరెడ్డిగారిపల్లి గ్రామంలో 16 మంది సభ్యులు నాలుగు బృందాలుగా ఏర్పడి రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అన్నారు. స్థానికంగా రైతులు కూడా అధికారు లకు సహకరించి, వారి భూమికి సంబంధించిన ధ్రువపత్రాలను చూపించి సమస్యలను పరిష్కరించు కోవాలని పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం రాజముద్రతో కలిగిన నూతన పాసు పుస్తకాలను అందుబాటులోకి తీసుకొస్తున్నాదని వివరించారు. కార్యక్రమంలో రీ సర్వే డిటి సిరాజుద్దీన్, మండల సర్వేయర్ గోపీనాథ్, విఆర్‌ఒలు, సచివాలయ సర్వేయర్లు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు .**గాలివీడు:** రీసర్వే గ్రామసభపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పందికుంట గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తహశీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు. మండలంలో 14 రెవెన్యూ గ్రామాలలో మొట్టమొదట పందికుంట గ్రామం నుంచి రిసర్వే ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆ గ్రామంలో 3300 ఎకరాల భూమి ఉందని అన్నారు. సచివాలయ ఉద్యోగులు, సర్వేయర్ సిబ్బంది ప్రజల్లో చైతన్యం తీసు కురావ డానికి ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సర్వే యరుమురళినాయక్, విఆర్‌ఒ జయన్న, సచివాలయ సెక్రెటరీ సచివాల ఉద్యోగులు గ్రామ సర్వేయర్లు ఖలీలబాషా, హేమనాథ్‌రెడ్డి, చందన ప్రియ, షాహినా, సందీప్ పాల్గొన్నారు.

రామాపురం: ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ శ్రీనివాసులు

అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-కలికిరి

అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని పీలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి సోమశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కలికిరి మండల కేంద్రంలో బస్టాండ్ సర్కిల్‌లో డాక్టర్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచం లోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని, 25 విభాగాలు12 షెడ్యూలు, 448 అధికరణలతో కూడిన భారత రాజ్యాంగం ప్రపంచం లోనే అత్యుత్తమ రాజ్యాంగం అని కొనియాడారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, గణతంత్ర రాజ్యం అనే నాలుగు స్తంభాల మీద, స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అనబడే నాలుగు స్తంబాలు మీద భారత రాజ్యాంగ సౌధం నిర్మించ బడిందన్నారు.బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి, సంఘ సంస్కర్త,భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగం రచించబడిందని,అటువంటి మహనీయుని అవమాన పరుస్తూ, తక్కువ చేస్తూ బిజెపి అగ్ర నేత, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా వ్యాఖ్యానించడం శోచనీయం అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కలికిరి మండల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కెవికెను సందర్శించిన 'ఐసిఎఆర్'

ప్రజాశక్తి-కలికిరి

కలికిరిలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని బుధవారం భారత వ్యవసాయ పరిశోధనా మండలి నుంచి ఆరు మంది శాస్త్రవేత్తలతో కూడిన క్యూ ఆర్‌టి బృందం పర్యటించారు. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త డాక్టర్.కె. మంజుల అధ్యక్షులైన డాక్టర్ ఎస్.కె.చక్రవర్తికి బృంద సభ్యులకు స్వాగతం పలికారు. డాక్టర్ కె.వి.రాఘవేంద్ర కీటక శాస్త్ర వేత్త సహకారంతో టమాటో పంటలలో ముఖ్యమైన చీడపీడలను కాలుష్య రహిత పద్ధతుల ద్వారా నివారించే ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం బృంద అధ్యక్షుడు, సభ్యులైన డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ సింగ్, మహేందర్ సింగ్, డిపిక్యూఎస్ రీజనల్ సెంటర్ బెంగళూరు, విజయవాడ నుంచి పాల్గొన్న శాస్త్రవేత్తలు సిద్ధికి, డాక్టర్ జిటి.జయసింహ, డాక్టర్ సురేష్, కెవికె శాస్త్రవేత్తలు ఈ అంశంపై చర్చించారు. టమోట పంటలో సూది పురుగు, అమెరికన్ తెల్ల దోమ తదితర తెగుళ్ల నివారణోపాయాలు వివరించారు. బంతి పంటను ఎరపంటగా వేయడం, జీవ సిలీంద్ర నాశనం లైన ట్రైకోడెర్మా, సూడో మోనాస్లను డ్రిప్ ద్వారా పంటకు అందించడం తదితర విషయాలు తెలి పారు. ఈసందర్భంగా కెవికె సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ పీరూసాహెబ్ శాస్త్ర వేత్తల రైతులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సమన్వయ కర్త డాక్టర్ మంజుల, ఆఫీస్ సూపరింటెండెంట్ రుక్మిణి, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

సీఫల్ హెర్బల్ సంస్థను సందర్శించిన ఉద్యాన విద్యార్థులు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో బిఎస్‌సి ఉద్యాన కోర్సు నాలుగవ సంవత్సర విద్యార్థులు గురువారం తిరుపతి జిల్లా గూడూరు సమీపంలోని సీఫల్ హెర్బల్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థను సందర్శించారు.గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో భాగంగా పెట్లూరు నిమ్మ పరిశోధన స్థానంలో శిక్షణ పొందుతున్న 12 మంది విద్యార్థులు గురువారం పారిశ్రామిక సందర్శన చేశారు. పెట్లూరు నిమ్మ పరిశోధన సంస్థ అధిపతి డాక్టర్ పి.శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఫల్ హెర్బల్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థలో నిమ్మ ఉత్పత్తుల తయారీని పరిశీలించారు. ఆ సంస్థలో కలియ తిరుగుతూ అనేక విషయాలు తెలుసుకున్నారు. నిమ్మ శుద్ధి, నిమ్మతో తైలం, ఫీచుతో పౌడర్ తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ తెలుసుకున్నారు. సీఫల్ హెర్బల్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఎండి ఎలవర్తి విద్యా సాగర్, సిబ్బంది విద్యార్థులకు అనేక విషయాలు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో నిమ్మ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ కాందర్ నాయక్, అనంతరాజు పేట ఉద్యాన కళాశాలకు చెందిన ఎడిఆర్ డాక్టర్ బి.హరి మల్లి కార్జున రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని కోసువారిపల్లి పంచాయతీ దేవరబురుజు గ్రామ దేవత గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని గురువారం సర్పంచ్ విజయలక్ష్మి రఘునాథ్ ఆర్.ఎం.పి రమణారెడ్డి కిషోర్ రెడ్డి, శంకర్ రెడ్డి, గ్రామస్తులు శ్రీరాములు రెడ్డి వెంకట రెడ్డి, జ్వరం రెడ్డిలకు అందించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి దాతృత్వానికి గ్రామస్తులు అభినందించారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని ఆరవీడు గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నూరు శాతం ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు మాత్రమే ఇక్కడ విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ కూరగాయలు తినడం వల్ల మన ఆరోగ్యం, బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. అరవీడు గ్రామం మల సానిపల్లెలో కూడా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ స్టాల్‌లో కూరగాయలు, ఆకుకూరలు, దుంప జాతులు, తీగజాతి కూరగాయలు, అన్నీ కూడా ఉంటాయని రాబోయే కాలంలో మండల హెడ్ కోటర్స్ లో కూడా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో రమాదేవి అనే మహిళా రైతు నూరుశాతం తన పొలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ ఆఫీస్ నుంచి మార్కెటింగ్ పెసిలిటేటర్ పవన్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ, మోడల్ మేకర్ రామయ్య, మండల యూనిట్ ఇన్‌ఛార్జిలు యశో దమ్మ, నాగరాజు, రమణా, నాగరాజు, స్వాతి, ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.**చిన్నమండలం:** మండల పరిధిలోని కొత్తపల్లి సాకిబండ యూనిట్ పరిధిలో ఉన్న మామిడి రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాల పైన రైతు సాధికార సంస్థ, ఎపిసిఎన్ఎఫ్ వారి ఆధ్వర్యంలో మల్లురమ్మ దేవాలయం వద్ద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీతమాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయాలు పొందాలని మన ఆరోగ్యాలతో పాటు నేల ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ప్రతి రైతు ద్రవ జీవామృతం, ఘనజీవామృతం వేసుకుని భూసారాన్ని పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతయ్యగారిపల్లిలో జిపిఎల్ ప్రీమియర్ లీగ్

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతయ్యగారిపల్లి గ్రామంలో చిలుమూరు వెంకట శివారెడ్డి భార్య వర లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా సంక్రాంతి సందర్భంగా శివారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన పచ్చని క్రికెట్ మైదానంలో క్రికెట్ ప్రీమియం లీగ్‌ను నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-చిన్నమండెం

మండల పరిధిలోనికుమ్మరపల్లి గ్రామంలో దేవాలయానికి వెళ్లే రహదారి కబ్జా చేయడంతోపాటు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచినీటి సరఫరా పైపులైన్లను అమర్నాథరెడ్డి అనే వ్యక్తి ధ్వంసం చేశారని గ్రామస్తుల ఆరోపించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తులు బైఠాయించి ధర్నా చేశారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రెండు బైక్‌లు ఢీ : ఒకరు మృతి

- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-నందలూరు

కడప-చెన్నై ప్రధాన రహదారిలోని నందలూరు కన్యక చెరు వుకట్టపై గురువారం సాయంత్రం రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన సోమేశుల హరికృష (28) తన బైక్‌పై కడప వైపు వెళుతుండగా మంటపంపల్లె సమీపంలోని కోనరాజుపల్లె గ్రామానికి చెందిన ఈర్ల వేణుగోపాల్, ఈర్ల రాజశేఖర్ నంద లూరు వైపు వస్తుండగా రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ప్రమాద స్థలిలోనే సోమేశుల హరికృష్ణ మృతి చెందాడు. మృతుడు ఇటీవలే కువైట్ నుంచి వచ్చినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరికి చికిత్స అంది స్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.